తానా-2005 బహుమతి పొందిన నవల

# నీరు నేల మనిషి



సుంకోజి దేవేంద్రాచారి

సుంకోజి దేవేంద్రాచారి చిత్తూరు జిల్లా మదనపల్లె తాలూకాలో 1974లో పుట్టారు. కేవీపల్లె మండలం గుడ్రెడ్డిగారి పల్లెలో స్థిరపడ్డారు. ప్రస్తుతం ఏర్పేడు మండలం పాపానాయుడు పేటలో ఉంటున్నారు. పద్నాలుగు సంవత్సరాలుగా పత్రికారంగంలో ఉన్నారు. ఇప్పటి వరకూ 70కి పైగా కథలు, 70 కవితలు, రెండు నవలలు రాశారు. పాతిక మంది ప్రముఖ రచయితల ఇంటర్వ్యూలు ప్రచురించారు. గ్రామీణ క్రీడలపై 28 కథనాలు రాశారు. ఇవి 'మన మంచి ఆటలు'(2006) పుస్తకంగా వచ్చాయి. 13 కథలతో 'అన్నం గుడ్డ'(2007) కథల సంపుటం, మరో 13 కథలతో 'దృశ్యాలు మూడు ఒక ఆవిష్కరణ'(2011) కథల సంపుటం వచ్చాయి. ఇరవైకి పైగా కథలకు, పదికి పైగా కవితలకు వివిధ పోటీల్లో బహుమతులు లభించాయి. 'నీరు నేల మనిషి' నవల తానా బహుమతి(2005) పొందింది. ఇది సంక్షిప్తంగా 2006 సెప్టెంబర్ చతురలో వచ్చింది. మరో నవల 'వెన్నెముక' ఆటా-ఆంధ్రభూమి పోటీలో ఎంపికయి, ఆంధ్రభూమి దినపత్రికలో(2008) సీరియల్‌గా వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ యువజన సర్వీసుల శాఖ యువ పురస్కారం (2005), బీఎస్.రాములు విశాల సాహితి పురస్కారం (2007), కలకత్తాలోని భారతీయ భాషా పరిషత్ యువపురస్కారం (2008), రంగినేని ఎల్లమ్మ సాహితీ పురస్కారం(2009) అందుకున్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ ఆహ్వానంపై (2010) శాంతినికేతన్ వెళ్లి వచ్చారు.

# నీరు నేల మనిషి

(తానా–2005 పోటీలో బహుమతి పొందిన నవల)

సుంకోజి దేవేంద్రాచారి

**యుక్త ప్రచురణలు**

పాపానాయుడు పేట

2012

# నీరు నేల మనిషి

(నవల)

© సుంకోజి దేవేంద్రాచారి

మొదటి ముద్రణ : డిసెంబర్ 2012

ప్రతులు : 1000

ముఖచిత్రం : ఎస్.డి.యుక్త, 8వ తరగతి,
జెడ్పీ హైస్కూల్, పాపానాయుడుపేట

కంపోజింగ్, లే అవుట్ : సుంకోజి

ధర : 100

ప్రతులకు : ఎస్.దేవిక
2-60, మర్రిమంద రోడ్డు
పాపానాయుడుపేట
ఏర్పేడు మండలం
చిత్తూరు జిల్లా-517520
సెల్ : 9505508358

అన్ని ప్రముఖ పుస్తక దుకాణాలు

ముద్రణ : విజయవాణి ప్రింటర్స్, చౌడేపల్లె - 517257

# ఒక హెచ్చరిక..

ఆశ.. అదొక్కటే మనిషికి శ్వాస. ముందుటి జీవితం బాగుంటుందేమోనన్న ఆశే గనక మనిషికి లేకపోయుంటే ఈ నవలలోని రామచంద్ర లాగానే ఎంతోమంది చనిపోయుండేవారేమో. కానీ, అతని భార్య రమణమ్మ ఎంతో ధైర్యంతో కష్టాలకు తట్టుకునే వైనం స్ఫూర్తిదాయకంగా ఉంది. రైతుకి అడుగడుగునా ఎన్నో సమస్యలు ఈ రోజుల్లో. వేసినపైరు పంటలు యింటికి వచ్చేదాకా నమ్మలేని కాలం. పంట పండినా, డబ్బుగా రూపొంది, చేతికందే వరకు అంతా అగమ్యగోచరం. అన్ని సమస్యలకూ కారణాలు తెలుసు. పరిష్కారాలు తెలుసు. కానీ, పరిష్కరించే వారు ఎవరు? ముసుగేసుకున్న ప్రభుత్వ యంత్రాంగం నిజంగా రైతులనాదుకొనలేదా? ఇవిగాక, గ్రామ రాజకీయాలు, అప్పులిచ్చి వడ్డీలు మింగే బడాబాబులు, పరువు తీసే బాంకులోళ్లు, పండని విత్తనాలిచ్చే షావుకార్లు, నకిలీ ఎరువులంటగట్టే పెద్దమనుషులు రైతుని పీల్చి పిప్పి చేస్తుంటే, బతికే దారి లేదనుకుని ఆత్మహత్యలకు పాల్పడే రామచంద్ర లాంటి వాళ్లకు – అతని భార్య రమణమ్మ మొక్కవోని ధైర్యంతో పరిస్థితులనెదుర్కొన్న తీరు అందరికీ ఆచరణ యోగ్యం. భర్త అర్ధాంతరంగా బతుకు ముగించినా, కొడుకు కువయిట్‌లో ఏజెంట్ చేతిలో మోసపోయినా, కూతురు పెళ్లి చేయలేక పోయినా, తాను మాత్రం అధైర్యపడకుండా ముందడుగే వేస్తుంది. ఏ సమస్యను ఎలా పరిష్కరించాలో ఆలోచనలు చేస్తుంది. కొడుక్కి ధైర్యం చెపుతూ జాబు రాస్తుంది. ఆమె పాత్రను ఎంతో పోరాట పటిమతో మలిచారు సుంకోజి దేవేంద్రాచారి గారు.

నీరు నేల మనిషి– ఈ మూడిటి కలయికే ఈ ప్రపంచాన్ని నడిపించేది. నీటిని పోగొట్టుకుంటే నేల కూడా పోతుంది. ఈ రెండిటి ఉనికే లేకపోతే మనిషి జాడే లేకుండా పోతుంది. మనిషిని కాపాడుకోవాలంటే నీటి గురించి, నేల గురించి ఆలోచించి పటిష్టమైన చర్యలు చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిది మాత్రమే కాదు మనందరిపైన ఉంది. ఈ నవల 2005లో తానా పోటీలో బహుమతి పొందింది. కానీ, ఆనాటికీ ఈనాటికీ 7 సంవత్సరాల కాలంలో అదే పరిస్థితి ఉండటం ఎంతో బాధాకరం. మనకు ఈ నవల శీర్షికే ఒక హెచ్చరిక వంటిది.

– ఆకొండి శివరాం

ఆకొండి త్రిపుర సుందరి

'శ్రీరామ

-----

| | |
|---|---|
| రామిరెడ్డికి | 40,000 |
| చంద్రారెడ్డికి | 25,000 |
| సుధాకర్‌నాయుడికి | 20,000 |
| లక్ష్మక్కకు | 20,000 |
| బేంకులో బోరులోను | 20,000 |
| బంగారు నగలలోను | 30,000 |
| సొసైటీ బేంకులో లోను | 50.000 |
| నాగరాజకు | 10,000 |
| రమణారెడ్డికి | 10,000 |
| నన్నేసాయిబుకు | 5,000 |
| | ----------- |
| | 2,30,000' |
| | ----------- |

"మొత్తం రెండులక్షలా ముప్పై వేలు" అని పైకి ఇనబడేటిగా చదువుకుని నిట్టూర్చినాడు రామచంద్ర.

ఆ రోజు జనవరి ఒకటి 2004.

ప్రతి సంవత్సరం జనవరి ఒకటోతేదీ రోజు కొత్త పాకెట్ క్యాలెండర్‌లోకి, పాత క్యాలెండర్‌లోయి లెక్కలన్నీ రాసిపెట్టుకోవడం రామచంద్ర అలవాటు.

లెక్కలో తప్పేమన్నా ఉందేమో అని మళ్లా ఒకసారి కూడినాడు.

అంతే వచ్చింది. 'అసలే' ఇంత ఉంటే వడ్డీ ఎంతుంటుంది? అనుకున్నాడు.

'మూడు రూపాయిల వడ్డీయి, రెండున్నర రూపాయిల వడ్డీయి ఉండాయి. కొందరికయితే రెండు సంవత్సరాలనింటీ వడ్డీ కట్టలా. ఎంతలేదన్నా డైబ్భైవేలన్నా వడ్డీ ఉంటాది. అసలు వడ్డీ కలిపి మూడులక్షలు' అనుకునేలకు ఒక్కక్షణం రామచంద్ర గుండె కొట్టుకునేది ఆగినట్లనిపించింది.

'బేంకోల్లు అరస్తాండారు..

బంగారు నగలయి నోటీసులు వస్తాండాయి., యాలం ఏస్తామని..

సొసైటీ బేంకోల్లు జీపులేసుకోని వస్తాండారు., ఇంట్లోటియి ఎత్తుకోని పోతామని..

సుదాకరనాయుడు గొంతుమింద కుచ్చోనుండాడు., కూతురు పెండ్లి చేయాలని

చంద్రారెడ్డి పీలేరులో ఇంటిజాగా కొన్నేడంట., దుడ్డడగతాండాడు..

నన్నేసాయిబు దుడ్డు ఇచ్చిన దినం నించే అడగతాండాడు.., ఏమి చేసేదిరా సామీ ఈళ్లందరికీ' అనుకున్నాడు దిగులుగా.

గదిలో నాలుగు పక్కలా చూసినాడు.

చెనిక్కాయలు ఇరవై మూటలుండాయి. ఐదెకరాల దిగుబడి అది.

ఎకరా నేలలో వరినాటినారు. వారం రోజుల్లో కోతలుండాయి.

వాటికి పెట్టిన ఖర్చు తలచుకునేలకు రామచంద్ర వంట్లో వణుకు మొదలయింది.

ఐదేండ్లుగా పంటపెట్టిన ప్రతిసారీ నష్టమే వస్తాంటే ఎట్ల కడతేరేది అనుకున్నాడు.

'ఈసారన్నా పంటలు బాగొచ్చి అప్పులు తీరేటిగా చూడు ఏడుకొండల సామీ' అనుకుని క్యాలెండర్ మడిచి జేబులో పెట్టుకున్నేడు. కళ్లు మూసుకుని కుర్చీలో వెనక్కి వాలి కుచ్చొన్నాడు.

బోరులో నీళ్లయిపోయినాయి. ఎట్లనో, రెండోరాల ముందయిపోలా. వారమే అయింది. లేకుంటేనా, వడ్లన్నీ జొల్లుబోయిండు. ఇప్పుడు గూడా బియ్యం నూకలయితాయేమో. ఏయో ఒగటిలే. తిండికి జరగతాంటే మిగతాయన్నీ ఎట్లోగట్లా చెయ్యచ్చు.

తిండికి జరగతాంటే చాలా..? అప్పులు తీరేదెట్ల..?

పంటలు పండితే అప్పులెంత?

పంటలు ఎట్ల పండతాయి..?

నీళ్లుంటే బంగారు పంటే కదా. తాతలు, నాయన గింజకు గింజ కలిపి ఆస్తిని పెంచినారు. వాళ్లెవరూ సెంటు బూమిగూడా పోగొట్టలా.

నీళ్లుండద్దా..

మళ్లా బోరేస్తా.. దానెమ్మా ఈసారి వెయ్యడుగుల లోతయినా సరే.. బోరేయాల్సిందే.. నేలంతా సాగు జెయ్యాల్సిందే..

"బో.. ఏంబా.. ఆట్నించి రావా.. ఏం చేస్తాండావాడ..?" హాలులో ఉండే రోట్లో శీకాయ నూరతా కేకేసింది రామచంద్ర భార్య రమణమ్మ.

ఇప్పుడింగ వైశాకం. మళ్ల నడికారు. వైశాకంలో ఎకరాకు ముప్పై మూటలు అయితాయి వొడ్లు.. నడికారులో నలబై అయితాయి. మూడెకరాల్లో పంటబెట్టినా, మూటకు

ఐదు నూర్లయినా.. మూడెకరాలకు కలిపి రెండు కార్లకు లక్షపైనే వస్తాది.. అయినా అప్పంతా తీరదే.. బోర్లో ఐదించిల నీళ్లు పడతాయిలే.. ఐదించిల నీళ్లు పడితే ఐదెకరాలు సాగయితాది..

"ఏందమ్మా.. ఈ మనిషి, పద్దన్నే ఇంట్లో దూరుకోని పండగపూట నీళ్లుగూడా పోసుకోకుంటే ఎట్లా.." అనె రమణమ్మ.

..ఐదెకరాలు సాగయితే ఇంగో లక్షయినా మిగల్తాది. అప్పులు సగానికి సగం తెగ్గొట్టేయచ్చు. మిగిలింది ఎంతుంటాదిలే.. వచ్చే సమచ్చరానికి తీర్చేస్తాం.. అప్పులు తీరతానే కూతురుకు, కొడుక్కు పెండ్లి జేయాల.. పెద్దమ్మి మొన్న దీపావళిగ్గూడా రాలా.. పిలిస్తే గదా వచ్చేదానికి.. ఎట్ల పిల్చేది.. ఇంట్లో రూపాయి దుడ్డులే.. పిల్చినాంక గుడ్డలు పెట్టి అంపిచ్చద్దా.. పసలపండక్కన్నా పిల్లంపాల..

"మ్మేయ్ శారదా.. మీ నాయన్ను రమ్మని చెప్పు.. వడ్ల రూంలో దూరుకోనుండాడు" అనింది నీళ్లబిందెతో వచ్చిన కూతురితో రమణమ్మ.

తొట్టిలో నీళ్లు కుమ్మరించి, బిందెను గడప దగ్గర పెట్టి, లోపలికి వచ్చి "నాయనా.. అమ్మ పిలస్తాంది రా" అనె శారద గట్టిగా.

ఉలికిపాటుగా చూసినాడు రామచంద్ర కూతురితిక్కు "ఆం..ఆం.. వస్తాండా" అంటా ఒడిలో ఉండే పై పంచె తీసుకుని భుజంమీదేసుకోని హాల్లోకొచ్చినాడు.

రామచంద్ర గొల్ల కులస్తుడు. ఆరడుగుల పొడవుంటాడు. చామన చాయ. బక్కపలచగా ఉండాడు. కాయకష్టం చేసే శరీరం. వయసు యాభైఐదు సంవత్సరాలు. వరుస కరువుతో ముసలితనం ముందుగానే వచ్చేసింది. పైకి తిప్పిన మీసాలు. నెత్తిన జుట్టు సగం రాలిపోయింది. ఉండే దాంట్లో సగానికి పైగా తెల్లరంగుకు మారిపోయింది.

గాడాగుడ్డతో కుట్టిన బనీను జోబీలోనింటి బీడీని తీసి ముట్టించుకుంటా "ఏందే నీ నస.. ఒగటే మోపన వదరతాండావే" అన్నాడు రామచంద్ర.

"ఆం.. నామాటలెప్పుడూ నసేలే.. పండగపూట పద్దన్నే నీళ్లు పోసుకోని టెంకాయ కొడదామని లేకుండా రూంలో దూరుకోనుండావే" శీకాయ ముద్దను తీసి తట్టలో పెట్టి, నీళ్లు కూరగిన్నెలోకి తోడతా అంది రమణమ్మ.

నోటి నిండుకూ పొగపీల్చి ముక్కుల్లోంచి, నోటిలోంచి వదిలి "పండగేం పండగే" అన్నాడు ఏమీ తెలీనట్టుగా.

"జనవరి పండగ కదా! ఒగసారి ఈదిలోకి పోయి చూడు. అందురూ మొబ్బుతోనే నీళ్లు పోసుకోని కొత్తగుడ్డలేసుకోని దేవళం కాడికి పోతాండారు. నువ్వా పదా నీళ్లు పోసుకుందువు.. వాడూ, ఆయమ్మి షాంపూతో తలకు పోసుకునేసినారు. మనిద్దరమే ఉండేదింగ. అందుకే శీకాయ నూరినా. జలజాట్లోకి పా, నీళ్లు తెస్తా" అంటా వంటగదిలోకి

పోయింది రమణమ్మ.

రమణమ్మ ఐదడుగులకు మించి ఒక్క అంగుళం కూడా ఉండదు. మంచి తెలుపు. నలభైఐదేళ్లకు అటూయిటుగా ఉంటుంది. అంత పొడవూ పొట్టీ ఉండే ఆ ఇద్దరికీ ఎలా జోడీ కుదిరిందా అని ఆశ్చర్యపోతాంటారంతా. పద్నాలుగేళ్లకే పెళ్లయి వెంటవెంటనే ముగ్గురు బిడ్డలు పుట్టినా ఆమె ఇంగా చలాకీగానే పనులు  చేసుకుంటాంది. భర్తతో సమానంగా సేద్యం పనులూ చేస్తాంది.

బీడీ తాగతా ఇంటి ముందుకు వచ్చినాడు రామచంద్ర. గుమ్మానికి కట్టిన మామిడాకుల్ని చూసి "ఓరి ఓరి ఓరి" అన్నాడు.

మబ్బులు కమ్ముకోనుండాయి. పొద్దు కన్పించడం లేదు. ఒంగి లోపల హాల్లో ఉండే గోడగడియారంకల్లా చూసినాడు. సరిగా కన్పించలా.

"ఏంది మామా.. ఇంట్లోకి తొంగి చూస్తాండావు" పలకరించినాడు నీళ్లబిందెతో పోతాండే అల్లాబాషా.

"నీయక్కను చూస్తాండానురా" నవ్వతా బదులిచ్చినాడు రామచంద్ర.

"ఈదిలో నిలబడుకోని చూస్తే ఏం కనిపిస్తాది. ఇంట్లోకి పోయి చూడుపో మామా.." నవ్వతానే మాట్లాడతా నిలబడకుండా పాయ అల్లాబాషా.

"ఏంరా.. తెల్లారేలకు పేంటూ చొక్కాయి ఏసుకోనుండావే" అడిగినాడు కొడుకును.

ఇంచుమించు నాయనంత పొడుగుండాడు బాలక్రిష్ణ. పొడుగుకు తగిన లావు లేకపోయినా బలంగానే ఉండాడు. గుండ్రటి ముఖం. పెదాలదాకా కత్తిరించిన మీసాలు. రమణమ్మ మాదిరిగా తెల్లగా ఉండాడు. షాంపూతో తలస్నానం చేసి చాలా సేపయినట్టుంది.. జుత్తు గాలికి ఎగరతాంది. ఆకాశం రంగున్న ఫేంటు పైకి, నిలువు ఎరుపు చారలుండే తెలుపు చొక్కాయి వేసుకోనుండాడు.

"పండగ కదా నాయనా.." అన్నాడు బాలక్రిష్ణ.

"పండగేం పండగరా..?"

"ఈ పొద్దు పండగే కదాన్నా.. జనవరి.. దేవళం కాడికి పోతాండాం. వస్తారా" అడిగినాడు పక్కింటి నారాయణ.

"నాయనో.. కొంచెం పక్కన నిలబడుకో.. నా ముగ్గంతా తొక్కేస్తాండావే" అరిచింది శారద నీళ్లబిందెతో ఇంట్లోకి పోతా.

అప్పుడు గమనించినాడు రామచంద్ర.., ముగ్గుమీద నిలబడుకోనుండానని.

ఆరిపోయిన బీడీని పారేసి, కొంచెం పక్కకు జరిగి ముగ్గును పరిశీలనగా చూసినాడు. నాలుగు పక్కలా నాలుగు తామరపూలు. వాటిపైన తుమ్మెదలు. మధ్యలో మరో పువ్వు. వాటికి రకరకాల రంగులు. చాలా అందంగా ఉందా ముగ్గు. ముగ్గుకింద HAPPY

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1741**

* * *